2

## క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పై ఆసక్తి చూపాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




# ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 13-08-2025 పేజీలు : 8


## మాజీ సర్పంచ్‌లు

# తస్మాత్ జాగ్రత్త




పెండింగ్ బిల్లుల పేరుతో సైబర్ ఏరా సెక్రటేరియేట్ నుండి అంటూ ఫోన్ కాల్స్

సెక్రటేరియేట్ ఉద్యోగుల పేరుతో సైబర్ మోసం మాజీ సర్పంచులకు సైబర్ నేరగాళ్ల వల




వరంగల్, ఆగష్టు 12 (ప్రజాజ్యోతి): మాజీ సర్పంచులు తస్మాత్ జాగ్రత్త.. సైబర్ నేరగాళ్లు మాజీ సర్పంచుల డేటా సేకరించి ఫోన్ కాల్స్ చేస్తూ డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు సర్పంచులు వారి వలలో పడినట్టు సమాచారం. సెక్రటరియేట్ సెకండ్ ఫ్లోర్ 202 బి సెక్షన్ నుండి కాల్ చేస్తున్నాము.. మీరు పలానా గ్రామ పంచాయితీ సర్పంచ్ మాట్లాడుతున్నారా.. మీకు ప్రభుత్వం నుండి ఇంత అమౌంట్ పెండింగ్ లో ఉంది.. ఆ అమౌంట్ మీకు నేరుగా ఫోన్ పే చేస్తామంటూ ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఉద్యోగుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతుంటే అధికారులు తమకేమి పట్టింపు లేనట్టు వ్యవహరిస్తున్నారు. అసలు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ వివరాలు.. వారికి రావలసిన పెండింగ్ బిల్లుల వివరాలు.. సైబర్ నేరగాలకు ఏ విధంగా వెళ్ళింది అనేది ఇప్పుడు సర్పంచులకు కలుగుతున్న అనుమానం..? తాజాగా హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపహాడు గ్రామ మాజీ సర్పంచ్ బింగి రాజేందర్ కు ఒక కొత్త నెంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చింది.

మిగతా 3లో...

## శాశ్వత పరిష్కారమే కావాలి

ఏటా వరదలతో అగచాట్లు, ప్రజల డిమాండ్



8

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు
- భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం "నేనున్నాను" అంటూ భరోసా
- కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు



2

# ఆసరా లేని కుటుంబానికి చేయూత

**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** చిన్న వయసులోనే పక్షవాతం బారిన పడి ఏ పని చేయలేక ఒకవైపు వైద్య ఖర్చులు మరోవైపు కుటుంబ పోషణ పిల్లల చదువులు భారంగా మారి ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి సనాతన హిందూ సేవాసమితి బాధ్యులు చేయూతనందించారు. సోమవారం నగరంలోని దేశాయిపేట ప్రాంతానికి చెందిన జమాల్పురి సతీష్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఇది హిందూ సనాతన సేవా సమితి వారి 97వ సేవా కార్యక్రమం అని సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ తెలిపారు. కార్యక్రమంలో నగేష్ వెంట అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు సింగారపు చిరంజీవి, సింగారపు హరీష్, ప్రతాపగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాగులో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని శవము



**రఘునాథపల్లి, ఆగస్టు 12( ప్రజాజ్యోతి):** మంగళవారము ఉదయము కొయ్యడ బాలకిషన్ గౌడ్ గ్రామపంచాయతీ సెక్రటరీ రఘునాథపల్లి తనకు వచ్చిన సమాచారంపై వెళ్లి నుండి వచ్చే పెదవాగు అక్షయ హోటల్ సమీపంలో మరియు రైల్వే ట్రాక్ చిన్న బ్రిడ్జి వద్ద గల పెద్ద వాగులో గుర్తుతెలియని మగ శవం ఉన్నదని అందాద 40 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి ఫ్రెంచ్ గడ్డం కలిగి బక్కగా సిమెంట్ కలర్ నిండు చొక్కాపై ఆకుపచ్చని తీగల డిజైన్ గల బెల్లం రంగు కలర్ నారింజరంగు గళ్ళ పాయింట్ తో బక్కగా ఉన్న శవం చూస్తే ముస్లిం గా ఉన్నట్లు ఉన్నదని రాత్రి పడ్డ భారీ వర్షానికి వాగులో పడి చనిపోయి కొట్టుకొని వచ్చినట్లు ఉన్నదని చుట్టుపక్కల వారు చూసి గుర్తించలేదని ఫిర్యాదు ఇవ్వగా డి. నరేష్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కాళేశ్వరం లో మహా లింగార్చాన



**కాళేశ్వరం ఆగస్టు 12,ప్రజాజ్యోతి:** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా లింగార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ ఓ మహేష్ తెలిపారు. స్వామి వారి ఆలయంలోని అనిశెట్టి మండపం లో సాయంత్రం 5గంటల 30నిమిషాలకు మహా లింగార్చన అనంతరం భజన కార్యక్రమం, స్వామివారి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని మహా లింగార్చనకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈఓ కోరారు.

# క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పై ఆసక్తి చూపాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**రఘునాథపల్లి, ఆగస్టు 12 ( ప్రజాజ్యోతి):** మంగళవారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిర్వహణ తీరును పరిశీలించేందుకు మండల అధికారులతో కలిసి సందర్శించారు.ముందుగా స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన కోడి గ్రుడ్లను, కందిపప్పు వంటి సామగ్రి తో పాటు, కూరగాయలు ను పరిశీలించారు. వంట గదిని ఎల్లప్పుడూ శుభ్రంగాఉంచాలనినిర్వాహకులనుకలెక్టర్ ఆదేశించారు.అనంతరం తరగతి గదిని సందర్శించివిద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు ఎన్నింటికి నిద్ర నుండి లేస్తున్నారు. స్పోర్ట్స్ పీరియడ్ ఎప్పుడు అని ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రతి రోజు సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు ఖో..ఖో.., కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పాల్గొంటున్నామన్నారు.విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసం కలుగుతుందని,తద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.భోజన వసతిని అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ కమిటీ పర్యవేక్షిస్తున్నారా, బియ్యం బాగున్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రశ్నలు వేయగా భోజనం బాగుంటున్నదని, స్వచ్ఛమైన త్రాగునీరు ఫిల్టర్ ద్వారా అందుతున్నదని చెప్పడంతో, చేతులు పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని కలెక్టర్ తెలియజెప్పారు.కలెక్టర్ వెంట రఘునాథపల్లి తహసీల్దార్ ఫణికిశోర్, కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్ , ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలి

**- జిల్లా పౌర సంబంధల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్**



**మరిపెడ,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలని జిల్లా పూర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ సూచించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లాపౌరసంబంధాలశాఖ కార్యాలయం లోదళితవర్కింగ్ జర్నలిస్ట్యూనియన్ (డిడబ్ల్యూజెయు)జిల్లానాయకులుజిల్లాపౌర సంబంధాలశాఖఅధికారుల్నిమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేయడం శుభపరిణామని, యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.మీరు సమాజంలో అనేక సమస్యలు జర్నలిస్టులుఎదుర్కొంటున్నారని, వారికి చేదోడు వాదోడుగా ఉండడమే కాకుండా తమ వంతు సహకారాన్ని అందించి,మనోధైర్యనే నింపాలని తెలిపారు.వారిని కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి, వెల్తూరి పూర్ణ చందర్,గౌరవ సలహాదారుడు ధర్మారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య చింతకుంట్ల ఏకాంబరం,కోశాధికారి ఇరుకుల కిరణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు సభ్యులు మిడతపల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

**- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**

**- భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం "నేనున్నాను" అంటూ భరోసా**

**- కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు**





**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** వరదల వలన ముంపుకు గురైన బాధితులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి మాజీ ఎమ్మెల్సీ,కాంగ్రెస్ నేత కొండా మురళీధర్ రావు సూచించారు. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం ఉదయం నుంచి కొండా మురళి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 32వ డివిజన్లోని బిఆర్ నగర్, ఎన్ ఎం నగర్, 40వ డివిజన్ డీకే నగర్, 35వ డివిజన్ మైసయ్య నగర్ , 38వ డివిజన్ లోని ఖిలా అగర్తలా చెరువు, 27వ డివిజన్ కొండా పటేల్ కాలనీ, పెద్ద అండర్ బ్రిడ్జ్ , 28వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీటిని స్థానిక మున్సిపల్ సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు. కొండ మురళి వెంట కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, మేడిది మధుసూదన్ పలువురు కార్పొరేటర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచులు తస్మాత్ జాగ్రత్త

**పెండింగ్ బిల్లుల పేరుతో సైబర్ ఎరా సెక్రటేరియేట్ నుండి అంటూ ఫోన్ కాల్స్**


**సెక్రటేరియేట్ ఉద్యోగుల పేరుతో సైబర్ మోసం మాజీ సర్పంచులకు సైబర్ నేరగాళ్ల వల**







**వరంగల్, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** మాజీ సర్పంచులు తస్మాత్ జాగ్రత్త.. సైబర్ నేరగాళ్లు మాజీ సర్పంచుల డేటా సేకరించి ఫోన్ కాల్స్ చేస్తూ డబ్బులు గుంజే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే కొందరు సర్పంచులు వారి వలలో పడినట్టు సమాచారం. సెక్రటరియేట్ సెకండ్ ఫ్లోర్ 202 బి సెక్షన్ నుండి కాల్ చేస్తున్నాము.. మీరు పలానా గ్రామ పంచాయితీ సర్పంచ్ మాట్లాడుతున్నారా.. మీకు ప్రభుత్వం నుండి ఇంత అమౌంట్ పెండింగ్ లో ఉంది.. ఆ అమౌంట్ మీకు నేరుగా ఫోన్ పే చేస్తామంటూ ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఉద్యోగుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతుంటే అధికారులు తమకేమి పట్టింపు లేనట్టు వ్యవహారిస్తున్నారు. అసలు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ వివరాలు.. వారికి రావలసిన పెండింగ్ బిల్లుల వివరాలు.. సైబర్ నేరగాలకు ఏ విధంగా వెళ్ళింది అనేది ఇప్పుడు సర్పంచులకు కలుగుతున్న అనుమానం..? తాజాగా హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపహాడు గ్రామ మాజీ సర్పంచ్ బింగి రాజేందర్ కు ఒక కొత్త నెంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చింది. అటువైపు నుంచి మాట్లాడే వ్యక్తి.. ఎంతో స్పష్టంగా సర్పంచ్ యొక్క వివరాలు అన్ని తెలియపరుస్తూ అతనికి రావాల్సిన పెండింగ్ బిల్లు వివరాలు కూడా తెలియజేశారు. వీరిద్దరి మధ్య కాసేపు సంభాషణ జరిగిన అనంతరం.. సైబర్ నేరగాడు ఫోన్పే ద్వారా కొంత అమౌంట్ పంపించాలని అడగడంతో అనుమానం వచ్చిన రాజేందర్ ఇంతకు నువ్వెవరు ఎందుకు డబ్బులు పంపించమని అడుగుతున్నామని గట్టిగా నిలదీయడంతో సైబర్ నేరగాడు ఫోన్ పెట్టేసాడు. అప్పటికే వేరే వ్యక్తి నుండి రెండు వేలు వచ్చినట్టు సైబర్ నేరగాడు పేర్కొనటంతో రాజేందర్ కు అనుమానం కలిగింది. మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు అకౌంట్ లో వేస్తామంటూ డబ్బులు దండుకునే యత్నం చేస్తున్నారు. మాజీ సర్పంచిలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల డేటా అంతా మా వద్ద రిపోర్ట్ ఉందని, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నందున మీకు రావాల్సిన డబ్బులు గ్రామపంచాయతీ అకౌంట్ లలో వేస్తే.. మీకు ఏడు నెలల వరకు రావని, పైగా కార్యదర్శులే వాడుకుంటారని, కాబట్టి మీరు మీ పర్సనల్ అకౌంట్ నెంబర్ చెప్పి అందులో నుంచి నేను అడిగిన కొన్నివేల అమౌంట్ ఫోన్ పే చేసి, యూటిఆర్ నెంబర్ సెండ్ చేస్తే క్షణాల్లోనీ మీకు రావాల్సిన లక్షల మొత్తము మీ అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ అవుతుందని.. వెంకట్ రెడ్డి, సెక్రటరియేట్ లో ప్రభుత్వ ఉద్యోగినంటూ నమ్మబలికి భారీ సైబర్ మోసం చేసే యత్నం చేశాడు. పెండింగ్ బిల్లు పేరుతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను అరికట్టాలని సర్పంచ్లు కోరుకుంటున్నారు.







## జియో హాట్‌స్టార్, సన్ ఎన్.ఎక్స్.టి లో పిరమల్ ఫైనాన్స్ 'సమీక్ష'



**వరంగల్ సిటీ,ఆగస్టు 12(ప్రజాజ్యోతి):** పీరమల్ ఫైనాన్స్ వారు రూపొందించిన 'సమీక్ష' కార్యక్రమం ఇప్పుడు జియోహాట్‌స్టార్, సన్ ఎన్ ఎక్స్ టి వంటి ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్‌లలో ప్రసారం అవుతోంది. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వ్యక్తులు, చిన్న వ్యాపారాల నిజ జీవిత కథలను అందిస్తూ, ఆర్థిక చేరికను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. 'హమ్ కాగజ్ సే జ్యాదా నీయత్ దేఖతే హై' అనే నమ్మకంతో రూపొందిన ఈ సిరీస్‌లో సరైన మార్గదర్శకత్వం, పట్టుదలతో సాధారణ వ్యక్తులు ఎలా తమ జీవితాలను మార్చుకున్నారో చూపిస్తుంది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా విస్తృత ప్రేక్షకులకు చేరుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యం. తాజా ఎపిసోడ్‌లో సినీ నటుడు బ్రహ్మాజీ, కాసోజు చారి జీవిత ప్రయాణాన్ని హృదయపూర్వకంగా పరిచయం చేశారు. తన కలల ఇంటిని సాధించుకునే క్రమంలో చారి ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాన్ని ఆయన భావోద్వేగపూర్వకంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా పీరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ "చిన్న పట్టణాల నుండి వచ్చిన స్వీయ నిర్మిత వ్యక్తులు అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఆకాంక్షలకు ప్రతీకలు. 'సమీక్ష' లాంటి కార్యక్రమాలు ఈ ప్రేరణాత్మక కథలను వెలుగులోకి తీసుకువస్తాయి" అని తెలిపారు. పీరమల్ ఫైనాన్స్ మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్ మాట్లాడుతూ, సమీక్ష కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదు, మా కస్టమర్ల నిజమైన ఆశయాలను అర్థం చేసుకోవాలనే నిబద్ధతకు ప్రతిబింబం. కాగితపు పనులకు మించి, వారి ఉద్దేశాలు, కలల వైపు మేము చూడటం ముఖ్యమని ఇది తెలియజేస్తుంది అని అన్నారు. దేశవ్యాప్తంగా 4.2 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందిస్తున్న పీరమల్ ఫైనాన్స్, 1,000కు పైగా ప్రదేశాలలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్ వంటి మార్కెట్లలో విస్తృత అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, 'సమీక్ష' ద్వారా మరింత ప్రజలకు చేరుకోవాలని సంస్థ భావిస్తోందన్నారు.

## వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు అందించిన జి.ఆర్.కే ఫౌండేషన్ సభ్యులు



**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** నగరంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరంగల్ నగరంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. పని ఇళ్లల్లోకి నీరు చేరి ఇంట్లోనే నిత్యవసర వస్తువులు పూర్తిగా నీళ్లలో మునిగిపోయాయి. దీంతో కనీసం తినడానికి ఆహారం దొరక్క ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగాముంపు ప్రాంతాల పేద కుటుంబాలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ (జి.ఆర్.కే) ఫౌండేషన్ తరుపున మంగళవారం ఆహార పొట్లాలు అందజేశారు. గంటా రవికుమార్ ఆదేశాల మేరకు జి ఆర్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివనగర్ లోని పలు ప్రాంతాలు నీట మునగగా జీ ఆర్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టి, నిరుపేద కుటుంబాలకు ఆహారాన్ని అందజేశారు. ఈ మేరకు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, సభ్యులు శివకుమార్ బాధితులకు అండగా ఉంటూ వారికి భవిష్యత్తులో మరింత అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫౌండేషన్ ఎప్పుడు ముందు వరసలో ఉంటుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికైనా నగరంలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి వారి కాలనీలో డ్రైనేజీ నాలాల పునరుద్ధరణ చేపట్టి ఈ ఇబ్బందిని తొలగించాలని కోరారు.

## మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడా..?కాట్రపల్లి వెంకటాపురం గ్రామాల ప్రజల ఆవేదన...!



**సంగెం,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** మండలంలోని కాట్రపల్లి వెంకటాపూర్ గ్రామాల మధ్య బ్రిడ్జి వాగు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి కొట్టుకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి అన్నారు.గత బీఆరెస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గత 4 సంవత్సరాల క్రితం చల్లా ఇన్ఫ్ర ప్రాజెక్టు ద్వారా అనుమతి తీసుకొని ఇప్పటివరకు పనులను పూర్తి చేయడం లేదని అన్నారు. 2021-2022వ సంవత్సరంలో 1కోటి 41లక్షలతో మంజూరైనదని అన్నారు.దీని ద్వారా రైతులకు,ప్రజలకు,స్కూల్ పిల్లలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.సంబంధిత వారి పై చర్యలు చేపట్టి,చల్లా ఇన్ఫ్రా ప్రాజెక్టు కాంట్రాక్ట్ రద్దు చేసి,రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**- జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర**


**- జన వికాస సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ**




**మరిపెడ,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లంపేట స్టేజీ,ఎల్లంపేట, అబ్బాయిపాలెం మిర్రిగూడెం, మరిపెడ,బురహాన్పురం, గుండెప్పుడి,ఉగ్గంపల్లి, చిన్నగూడూరు,సుబ్లేడ్ తదితర గ్రామాల్లో ఐదు రకాల వెయ్యి పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన మహా భాగ్యం లేదని, మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన,తదితర కారణాల వల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడుకు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యం తగ్గి వాతావరణంలో సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తామని,స్వచ్ఛమైన గాలి ఇస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రతి రోజు నీళ్లుపోసి శ్రద్ధ గా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సహ కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర,వాణి, గ్రూప్ లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ శివాలయాన్ని దర్శించుకున్న కూడా చైర్మన్ దంపతులు

**ఆత్మకూరు, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)::** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచముఖ శివాలయాన్ని వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ప్రజలకు ఎల్లవేళలా సుఖ సంతోషాలు చూపించాలని దేవుని వేడుకున్నారు. కుడా చైర్మన్ వెంట ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు మాజీ సర్పంచి సామెల్ తదితరులు ఉన్నారు.



# ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేయాలి

**వాజేడు, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):** వాజేడు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబీసీ మోర్చా మెంబర్ బోగె చందర్రావు హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములై స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటి మీద మువ్వన్నెల జెండాను ఎగరవేయాలని, భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం గురించి అందరికీ తెలిసేందుకు కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తీరంగ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని రగిలించడానికి, మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్కువ అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం కృషి చేస్తుందని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలైన ఉచిత రేషన్ బియ్యం పంపిణి, వీధి రోడ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ తో ప్రతి భాయతీయుడు 5 లక్షల వరకు ఉచిత వైద్యం



అందిస్తుందని చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో కమలం జెండా గెలుపొందడం ఖాయమని, దానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని కార్యకర్తలకి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, ఉపాధ్యక్షుడు యాలం సుబ్బయ్య, లొటపెటల నాగరాజు, శేషు, కృష్ణమూర్తి, సాయిబాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్



**పరకాల, ఆగస్టు 12, (ప్రజా జ్యోతి):** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ డిమాండ్ మంగళవారం ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యాలు లేవని, కాలేజీ ప్రాంతంలో వర్షం వస్తే కనీసం నడవలేని పరిస్థితి ఉందన్నారు. పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలను అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి కోగీల సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.



# తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు

**మరిపెడ,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డ సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బురహాన్ పురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు ఒక కుమార్తె,కుమారుడు ఉండగా ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. కాగా కుమార్తె ఇంట్లో శుభకార్యం ఉండగా కుటుంబ సభ్యులంతా కలిసి మూడు రోజుల క్రితం దైవ దర్శనానికి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని



దుండగులు సోమవారం రాత్రి కిటికీ తలుపులుపగులగొట్టి లోపలికి చొరబడి ఇంట్లోని ఆరు తులాల బంగారం,రూ.50 వేల నగదు అపహరించారు. ఉదయాన్నే స్థానికులుఇంటి ప్రధాన ద్వారం పక్కన ఉన్న కిటికీ అద్దం తలుపులు తీసి ఉండడంతో అనుమానం కలిగి యజమానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన గ్రామానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు మరిపెడ సీఐ రాజ్ కుమార్,ఎస్సై బలగాని సతీష్,అదనపు ఎస్సై కోటేశ్వరరావు,ఫోర్ ఎం సి టీం ఘటన స్థలానికి చేరుకొని ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్నారు.

# మైలారం దుర్గమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

## 10 తులాల వెండి అపహరణ

## 30 వేల రూపాయలు నగదు చోరీ

**రాయపర్తి, ఆగస్ట్ 12 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో దొంగలుబీభత్సం సృష్టించారు. మండలంలోని మైలారం గ్రామ శివారు లోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం తెల్లవారు జామున దొంగల బీభత్సం సృష్టించారు. ఆలయం లోని తాళం పగలగొట్టి అమ్మవారి 10 తులాల వెండి నగలను, 30 వేల రూపాయల నగదును దొంగలు అపహరి0చుకుపోయారు అని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రాజేందర్ తెలిపారు.



# లధక్ లో రెడ్ క్రాస్ సేవా స్ఫూర్తి జండా







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, (ప్రజా జ్యోతి):** హనుమకొండకు చెందిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఇ.వి. సాత్విక లడఖ్‌లోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారు మార్గాలలో ఒకటైన ఖర్దుంగ్లా (ఎత్తు: 17,582 అడుగులు) వద్ద రెడ్ క్రాస్ జెండాతో సేవా భావనను ప్రతిబింబించారు. సేవల్లో ప్రత్యేకతను చాటుతున్న రెడ్ క్రాస్ స్ఫూర్తి చిహ్నం జెండాగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ, "పదవ తరగతి నుండి రెడ్ క్రాస్ సొసైటీ పట్ల, మా నాన్న చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితురాలిని అయ్యాను అని అన్నారు. జాతీయ స్థాయిలో శిక్షణ పొంది, అనేక రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొన్నాను. నాతో పాటు మరి కొందరిలో రెడ్ క్రాస్ పట్ల చైతన్యం కలిగించాలి. ఈ క్రమంలో సమాజ సేవ నా జీవన లక్ష్యం" అని తెలిపారు. సమాజ సేవ పట్ల ఆమె చూపుతున్న అంకితభావం, ధైర్యం, త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఈ విజయంతో తెలంగాణ రాష్ట్ర యువతకు ఆమె ఒక ఆదర్శంగా నిలిచారు.

# మాజీ ఎంపీడీఓ తీగల శంకర్‌కు ఘన నివాళి



**నల్లబెల్లి, ఆగస్టు 12(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో గతంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా విధులు నిర్వహించిన తీగల శంకర్ మృతి చెందడంతో, ఆయన స్మరణార్థం నల్లబెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఘన నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పసరగొండ రవి. పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బందితో పాటు టిడివివి జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం శంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు మాట్లాడి సమాజాభివృద్ధి పట్ల ఆయన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# వర్షాలదృష్ట అందుబాటులో మున్సిపల్ సిబ్బంది

### మున్సిపల్ కమిషనర్ సుష్మ





**పరకాల, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ సిబ్బంది వర్షాలదృష్ట అందుబాటులో ఉంటారని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా రెస్క్యూ టీం ఏర్పటు చేయడం జరిగిందని, వారు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని 7100537570, 917757767 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలకు, సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

# నల్లబెల్లి మహిళా సమాఖ్య లో ఏపీఎం. నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**నల్లబెల్లి, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల ఏపీఎంగా కొత్తగా విధుల్లో చేరిన సుధాకర్ తో పాటు, ఇటీవల ఎన్నికైన మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముప్పు కృష్ణ తో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానితులు భవిష్యత్తులో ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.



# అంగన్వాడీ లబ్ధిదారుల ఆధార్ అప్ డేట్ పై కలెక్టర్ సమీక్ష

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సంక్షేమ అధికారి(ఐసిడిఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన అంగన్వాడీ లబ్ధిదారులకు ఆధార్ కార్డులు,అప్ డేట్, ఈ కేవైసీ,ఎఫ్ఆర్ఎస్ జిల్లా లోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల సిడిపిఓలు,తహశీల్దార్లు, ఎంపీఓలు,సూపర్వైజర్ల ఆధార్ సెంటర్ల నిర్వాహకులు,పోషణ్ అభియాన్ సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు చేయవలసిన ఈ కేవైసీ,ఎఫ్ఆర్ఎస్ పై సమీక్షించారు.ఈ సందర్భంగా సిడిపిఓలు సూపర్వైజర్లు ఈకేవైసీ,ఎఫ్ ఆర్ఎస్ పై ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఈ కేవైసి చేస్తున్న సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలపై రిమార్క్స్ ఏమున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఐసిడిఎస్ సూపర్వైజర్ లబ్ధిదారులను వెంటబెట్టు కొని ఆధార్ కేంద్రానికి తీసుకెళ్లి వారి ఆధార్ అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహశీల్దార్లు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అంగన్వాడి లబ్ధిదారులకు వెంటనే మూడు పని దినాలలో సర్టిఫికెట్ జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బిడ్డ పుట్టినప్పటి నుండి సంవత్సరంలోపు పిల్లలకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కొరకు ఎంపీఓలను, సంవత్సరం తర్వాత అయితే తహశీల్దార్లను ఆశ్రయించాలని సూచించారు.ఈ కేవైసీ ప్రక్రియ స్టేటస్ రోజువారిగా ఎన్ని దరఖాస్తులు క్లియర్ అయ్యాయో,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయో అనే రిపోర్టు రోజువారిగా సమర్పించాలని ఆదేశించారు.ఈ కేవైసీ ప్రక్రియ త్వరగా ముగించి అంగన్వాడీ లబ్ధిదారులకు అందాల్సిన ఐసిడియస్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఓ లకు,సూపర్వైజర్లనుఆదేశించారు.ఈ సమావేశంలో 9మండలాల ఎంపీఓలు,,తహశీల్దార్లుసిడిపిఓఏటూరునాగారంప్రేమలత,సిడిపిఓ ములుగు శిరీష,సూపర్వైజర్లు,ఈడిఎం దేవేందర్,ఆధార్ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ విడుదల

**హసన్ పర్తి, ఆగస్టు-12(ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు మేడ్చల్ జిల్లా గాజులరామారావు వద్ద ఈ నెల 20, 21, 22 తేదీల్లో జరగనున్నాయి. ఈ సందర్భంగా హసన్ పర్తి సమితి ఆధ్వర్యంలో ఎల్లాపూర్ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గంగిళ్ల లింగారెడ్డి విగ్రహం ముందు వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, మండల నాయకులు, బీఎస్ఎన్ఎల్ నాయకులు రాజయ్య, తిరుపతి, సాంబయ్య, ఆర్టీసీ నాయకులు గోపి, శ్రీనివాస్‌రెడ్డి, తవటం దామోదర్, రైతు నాయకులు గోపు బుచ్చిరెడ్డి, కలవచర్ల వెంకటేశ్వర్లు, ఎండి నజీర్ పాల్గొన్నారు.




# తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు



**మరిపెడ,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డ సంఘటన చోటుచేసుకుంది.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బురహాన్ పురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు ఒక కుమార్తె,కుమారుడు ఉండగా ఇద్దరికీ వివాహాలు అయ్యాయి.కాగా కుమార్తె ఇంట్లో శుభకార్యం ఉండగా కుటుంబ సభ్యులంతా కలిసి మూడు రోజుల క్రితం దైవ దర్శనానికి వెళ్లారు.ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని దుండగులు సోమవారం రాత్రి కిటికీ తలుపులుపగులగొట్టి లోపలికి చొరబడి ఇంట్లోని నాలుగు తులాల బంగారం,రూ.50 వేల నగదు అపహరించారు.ఉదయాన్నే స్థానికులుఇంటి ప్రధాన ద్వారం పక్కన ఉన్న కిటికీ అడ్డం తలుపులు తీసి ఉండడంతో అనుమానం కలిగి యజమానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన గ్రామానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు.ఈ మేరకు మరిపెడ సీఐ రాజ్ కుమార్,ఎస్సై బలగాని సతీష్,అదనపు ఎస్సై కోటేశ్వరరావు,ఫోర్ ఎం సి టీం ఘటన స్థలానికి చేరుకొని ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్నారు.

# సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ మల్లికార్జునరావు కు ఘన సన్మానం



**వాజేడు, వెంకటాపురం, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):** సిపిఐ పార్టీ ములుగు జిల్లా సెక్రటరీగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన తోట మల్లికార్జునరావును వెంకటాపురం మండలంలోని విఆర్ కే పురం గ్రామంలో గల ఆయన స్వగృహం నందు వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జునరావు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విబిఎస్ఎస్ అధ్యక్షుడు దర్ర దామోదర్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతూ వార్డు మెంబర్ స్థాయి నుండి సొసైటీ ప్రెసిడెంట్, మండల సెక్రటరీగా, పార్టీ ములుగు జిల్లా సెక్రటరీగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన ఘనత మల్లికార్జునరావు కి దక్కుతుందని, ముఖ్యంగా ఆయన వాడబలిజ కులంలో పుట్టి పెరిగి సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ ఇంకోవైపు వాడ బలిజ సేవా సంఘాన్ని తనదైన శైలిలో తన వంతు సహాయంగా సూచనలు సలహాలు ఇస్తూ రాష్ట్ర సలహాదారుగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంఘానికి ఎంతో కృషి చేస్తూ సంఘాన్ని ముందుకు నడిపేందుకు తన వంతు కృషి చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకుడు అల్లి సూరిబాబు, అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తోట ప్రశాంత్, వెంకటాపురం మండల అధ్యక్షుడు బొల్లె సునీల్, చర్ల మండల అధ్యక్షుడు ఎర్రావుల ప్రేమ్, మండల ఉపాధ్యక్షుడు కొప్పుల వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి తోట సతీష్, దర్ర రవి, దర్ర గోపి, కొప్పుల మల్లయ్య, కారాపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ, ఆహ్వానం

**ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవ సమితి ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో.**

**మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయంలో త్రైత సిద్ధాంతం,ఇందు జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు నిర్వహిస్తున్నామని ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రములను ఎమ్మార్వో ప్రసాద్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో సారయ్య, పీహెచ్సీ వైద్యులు శ్రీనాథ్, శ్రీదేవి, భవాని , వెటర్నరీ డాక్టర్ దీపిక రెడ్డి చేతుల మీదుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి కరపత్రాలు ఆవిష్కరించారు.దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజుల వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా,పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొందవలసిందిగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి మండలం శాఖ అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీఆర్డీఓ మేన శ్రీను**

**హసన్‌పర్తి, ఆగస్టు-12(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీఆర్డీఓ మేన శ్రీను తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ సమావేశ మందిరంలో సెర్ప్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో అర్హులైన మహిళలందరినీ పొదుపు సంఘాల్లో చేర్పించడంతో పాటు వృద్ధులు, కిశోర బాలికలు, దివ్యాంగులను గుర్తించి వారిని కూడా సంఘాల్లో చేర్చాలని సూచించారు. ఆగస్టు 11 నుంచి 30 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యుల వివరాలను ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఆదేశించారు.మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ బొజ్జ వెంకటేశ్వర్లు,




మండల సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల స్వప్న, ఏపీఎం దాసరి నారాయణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దుర్గం అనురాధ, అరుణ, సదానందం, మండల సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు, వివోఏలు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై చర్యలు

**- టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు వి లచ్చిరెడ్డి**



**వరంగల్ సిటీ,ఆగస్టు12(ప్రజాజ్యోతి):** తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ (టిజిఆర్ఎస్ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై, మంగళవారం నాడు హైదరాబాద్లో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు, సీసీఎల్ఏ తెలంగాణ అసిస్టెంట్ సెక్రెటరీగా ఉన్న వి లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యల సంబంధించిన అంశాలపై చర్చించారు. అందులో భాగంగా జిపిఓ ఆర్డర్ల గురించి, ప్రొబేషన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యులరైజేషన్, ఉద్యోగుల నూతన హెల్త్ పాలసీ, తెలంగాణ ఇంక్రిమెంట్ 200 పెంపు, 30 శాతం పిఆర్సి కొరకై, 61యేండ్ల వారసుల ఉద్యోగాలు, అలాగే పూర్వ వి.ఆర్.ఏ ల సమస్యలపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ప్రస్తావించిన అంశాలపై టిజిఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి స్పందిస్తూ, ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటు వస్తున్నామని, ఉద్యోగులు అందరు ధైర్యంగా ఉండి, మంచిగా పనిచేస్తూ ఇటు రెవెన్యూ శాఖకు, అటు ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ఇప్పుడు త్వరితగతిన జిపిఓ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని, తరువాత హెల్త్ పాలసీ విధి విధానాలు, అలాగే 61 సంవత్సరాల వారసుల సమస్యలు, ఇలా అన్ని ఒక్కొక్కటిగా త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది అని హామీ ఇచినట్లు నాయకులు మీడియాకు తెలిపారు. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో టిజిఆర్ఎస్ఏ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోమాండ్ల రాజు, రవి, కరుణాకర్, యాదేశ్ తదితరులు ఉన్నారు.

# వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా వైద్యం

**ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలే శరణ్యం**




**నర్సంపేట/ప్రజాజ్యోతి:** పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.ఈరోజు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాలని 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు.అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ వస్కుల మట్టయ్య రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్ గద్దం నాగార్జున బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి కుంభ%శీ% సుకన్య నర్ర ప్రతాప్ మంద రవి ఐక్య ప్రజానాట్య జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గద్దం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్. ముక్కెర రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):**
నగరంలో సోమవారం రాత్రి కురిసిన వరంగల్ నగరం అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా వర్షపు నీటితో నిండి ప్రజల ఇండ్లలోకి నీరు చేరాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మంగళవారం నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. 41వ డివిజన్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ప్రాంతం కాశికుంట, నాగేంద్రనగర్, పూర్ణోదయ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, విశ్వనాథ కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు భరోసా కలిగించారు. నీట మునగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి ప్రభుత్వాలు మారిన పేదల బ్రతుకులు మారడం లేదని అన్నారు. సరైన డ్రైనేజీ, నాలాల వ్యవస్థ లేకపోవడం మూలంగా నగరంలో వర్షాలు పడినప్పుడల్లా లోతట్టు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలను ఇబ్బందుల నుండి విముక్తి కలిపించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని వరద నిర్మూలనకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ప్రదీప్ రావు వెంట బిజెపి నాయకులు కర్నె రవీందర్, డివిజన్ అధ్యక్షుడు కర్నే వాసుదేవ్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్, సాంబరాజు, రాజు, ఐలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్ రెండు బైక్ లు రికవరీ

**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (ఆగస్టు 12):**
మండలకేంద్రంలో బైక్ ను దొంగిలించిన దొంగను పోలీసులు అరెస్ట్ చేసి రెండు బైక్ లను రికవరీ చేసిన సంఘటన మంగళవారం జరిగింది. చిట్యాల సి ఐ మల్లేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలకేంద్రానికి చెందిన రాయిశెట్టి లింగయ్య గత నెల 6 న తన ద్విచక్ర వాహనాన్ని రాత్రి ఇంటి ముందు పార్క్ చేసినాడు. తెల్లవారి చూసేసరికి పార్క్ చేసిన బైక్ లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఎస్సై అశోక్ సిసి కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. హన్మకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన కంది నాగరాజు పిడిసిల్ల గ్రామానికి చెందిన తన సమీప బంధువైన కేతిరి రత్నాకర్ ఇంట్లో జరిగిన శు భాకార్యానికి హాజరై తిరిగి మొగుళ్ళ పల్లి గ్రామం నుండి వెళ్లే క్రమంలో గత నెల 6 న అర్ధరాత్రి రాయిశెట్టి లింగయ్య ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ ను అపంహరించాడు. లింగయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు సీసీ ఫుటెజ్ ఆధారంగా దొంగ కోసం అన్వేషణ కొనసాగించగా పరకాల శివారు నాగారం వద్ద అదుపులోకి తీసుకొని విచారించగ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడిపై హనుమకొండ, పరకాల, పస్రా. కేయూసి, పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ లు దొంగతనం చేసిన కేసులో జైలుకు వెళ్ళివచ్చినట్లు సి ఐ తెలిపారు. రెండు ద్విచక్ర వాహనాలను నిందితుడి నుంచి రికవరీ చేసిన ఎస్సై బి అశోక్, కానిస్టేబుల్ విజయ్ కి నగదు రివార్డు అందించి అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను గ్రామస్తులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 25 గ్రామపంచాయతీలలో 15 గ్రామపంచాయతీలో సీసీ కెమెరాల పనితీరు సరిగా లేదని అవిపని చేయడం లేదని. సీసీ కెమెరాలు తిరిగి ప్రారంభించాలని ఎస్సైకి సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన

### భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 12:**
గణపురం మండల కేంద్రంలో కటుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశ్నిస్తే కేసులా అడిగితే అక్రమ అరెస్టులా ఇది ప్రజాస్వామ్య దేశమా లేక రాచరికమా ఎలక్షన్ కమిషన్ ఎందుకు డిజిటల్ డేటా ఇవ్వట్లేదు నూతన ఓటర్ల కోసం వాడే ఫారం 6 ని వృద్ధుల కోసం ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించిన రాహుల్ గాంధీ కి సమాధానమివ్వని ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఎలక్షన్ కమిషన్ భారత రాజ్యాంగాన్ని లెక్క చేయకుండా, దొంగ ఓట్లతో అందలం ఎక్కుతున్న బీజేపీ పార్టీ 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల గోల్ మాల్ చేసిన ఎన్నికల కమిషన్ ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించడానికి వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే లను అరెస్టు చేయడం దుర్మార్గం 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల గోల్‌మాల్ జరిగిందని దీనిపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ ని ప్రశ్నించగా అక్రమ అరెస్టు చేయడం దారుణమని కటుకూరి శ్రీనివాస్ అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం నేరమైందని, ప్రశ్నిస్తే కేసులు, అడిగితే అరెస్టులు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అలాగే బిహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణపై కూడా అనుమానాలున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారని, తప్పు చేయనపుడు ఎలక్షన్ కమిషన్ ఎందుకు భయపడుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును దొంగ ఓట్లతో మారుస్తూ గద్దెనెక్కుతున్న బీజేపీ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలందరూ ప్రశ్నించాలని కోరారు. కొత్త ఓటర్ల కోసమే ఫామ్-6 ఉపయోగిస్తారనీ, కానీ తొలిసారి ఓటర్ కాని వృద్ధుల కోసం కూడా పదేపదే ఫామ్-6 వాడుతున్నారని రాహుల్‌గాంధీ ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చారని, శకున్ రాణి అనే మహిళ ఓటు గురించి వివరాలు కూడా రాహుల్ గాంధీ సమర్పించారని అన్నారు. ఇలాంటి ఎన్నో ఓట్ల బాగోతం బయటపడుతుందని తెలిసే, కావాలని ఎన్నికల కమిషన్ డిజిటల్ డేటాను ఇవ్వడం లేదన్నది రాహుల్ గాంధి ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 13:**
భారత కేంద్ర ప్రభుత్వం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి భారతీయుడు తమ ఇళ్లల్లో జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని ఐక్యతను ప్రదర్శించాలని తెలియజేసే క్రమంలో హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం కార్యక్రమంలో భాగంగా గణపురం మండల బిజెపి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే జాతీయ జెండాను విశిష్టతను ప్రధాన రహదారిపై ప్రదర్శిస్తూ ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింద ప్రచారాన్ని ఆరంభించిందని ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయుడు జాతీయ జెండాను తమ ఇంటి మీద ఎగురవేయాల్సిన అవసరం ఉందని జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు దేశ సామూహిక గర్వానికి ఐక్యతకు ప్రతీక అని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ర్యాలీ లో పాల్గొన్న విద్యార్థులకు పండ్లు పంపిణి చేసి ఫ్రోబెల్ స్కూల్ నారాయణ స్కూల్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కన్వీనర్ మండల రాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మంద మహేష్ సీనియర్ నాయకులు సోమ దామోదర్, మాదాసు మొగిలి, దుగిశెట్టి పున్నంచందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఉద్యోగి అవినీతి ఆరోపణలపై దేవాదాయ శాఖ అధికారుల విచారణ



**కాళేశ్వరం. ఆగస్టు 12, ప్రజాజ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఇటీవల కాళేశ్వరం ఆలయంలో ఓ ఉద్యోగి తాను ఆడిందే ఆట గా ఆధిపత్యం చేలాయిస్తూ ఆలయంలో ని సిబ్బందిపై దురుసుతనం, ఆ ఉద్యోగి ప్రమోషన్ల పై గతంలో అమ్మవారి చీరె మాయం పై స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో, పలు పత్రికల్లో వచ్చిన కథనలపై స్పందించిన వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆశిస్టెంట్ కమిషనర్ సునీత లు దేవస్థానం కార్యాలయం లో విచారణ చేశారు, ఆలయం లో పనిచేసే అధికారులను సిబ్బందిని విచారణ చేపట్టారు. విచారణ నివేదికను దేవాదాయ ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు సమాచారం.

## ఆకాశ్ ఇన్విక్టస్ ఏస్ టెస్ట్

**- ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజాజ్యోతి): ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) 'ఇన్విక్టస్ ఏస్' పేరుతో ప్రత్యేక జాతీయ స్థాయి అర్హత, స్కాలర్‌షిప్ పరీక్షను ప్రారంభించింది. జేఈఈ అడ్వాన్స్డ్ ప్రిపరేషన్ కోసం రూపొందించిన 'ఆకాశ్ ఇన్విక్టస్' ప్రోగ్రాంలో ప్రవేశానికి ఈ పరీక్ష ఆగస్టు 24, 31, సెప్టెంబర్ 7 తేదీల్లో జరగనుంది. నగరంలోని ఆకాశ్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి 100 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు, ఆకర్షణీయమైన నగదు బహుమతులు లభిస్తాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము రూ.300గా ఉంటుందని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలకు ఒకే రుసుము వర్తిస్తుందని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకునే వారికి 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఆన్‌లైన్ పరీక్షకు మూడు రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు దరఖాస్తు సమర్పించాలని, పరీక్ష తేదీకి ఐదు రోజుల ముందు అడ్మిట్ కార్డులు జారీ అవుతాయని వివరించారు. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా లేదా సమీపంలోని ఆకాశ్ సెంటర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఆకాశ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్ గౌడ్, రీజనల్ సేల్స్ గ్రోత్ హెడ్ రవి కిరణ్, బ్రాంచ్ హెడ్ నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.



## కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

కోరుట్ల ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి: కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని అరెస్ట్, రిమాండ్ కు తరలించినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్ కాలనీకి చెందిన లకావత్ గణేష్ కు, ఇదే పట్టణానికి చెందిన శ్రీనివాసా రోడ్ నివాసితుడు పోతువంచ గిరిరాజ్ ల మధ్య గతంలో ఐచర్ వ్యాన్ డబ్బుల విషయంలో జరిగిన గొడవలు మనసులో పెట్టుకొని లకావత్ గణేష్ ఈ నెల 10,వ తేదీ ఆదివారం రోజున రాత్రి సుమారు 11:30 గంటలకు పోతువంచ గిరిరాజును చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయగా, అతను తప్పించుకోగా, పోతువంచ గిరిరాజ్ ఎడమ తొడకు కత్తి గాయాలయ్యాయి. పోతువంచ గిరిరాజు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం నేరస్థుడిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

## లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**...జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు- 12: 2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**ప్రపంచానికి యువతే వెన్నెముక**

**మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల ప్రిన్సిపాల్ దామెర అనిత**

ఆత్మకూరు, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి): యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రపంచానికి యువతే వెన్నెముక అని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. సోమవారం అంతర్జాతీయ యువత దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఒక దేశం అభివృద్ధి చెందింది అంటే దాని కోసం ఆ దేశ యువత కృషి ఎంతో ఉంటుందన్నారు. మన భారత దేశంలో యువత ఎక్కువ సంఖ్యలో ఉంది.. అందుకే మన దేశం కూడా అభివృద్ధి పథం లో నడుస్తుందన్నారు. దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తద్వారా దేశ పురోభివృద్ధికి పాటు పడాలని విద్యార్థులకు సూచించారు. అలాగే లైబ్రేరియన్ సైన్స్ పితామహుడు అయిన శ్రీ ఎస్సార్ రంగనాథన్ జయంతి సందర్భంగా ఆయన ప్రతిమను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ సైన్స్ ఉపాధ్యాయురాలు అయిన కవితా రాణి, రంగనాథన్ యొక్క జీవితానుభవాలు మరియు లైబ్రరీ ఒక విజ్ఞాన భాండాగారం, ఇక్కడ మనం ఎంతో జ్ఞానం సంపాదించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ చంద్రకళ, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## శాశ్వత పరిష్కారమే కావాలి: ఏటా వరదలతో అగచాట్లు, ప్రజల డిమాండ్

నెక్కొండ, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి ): నెక్కొండ మండల ప్రజలను ఏటా వర్షాకాలంలో వరద ముంపు భయం వెంటాడుతోంది. గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వట్టేవాగు ఉగ్రరూపం దాల్చడంతో వాగు మధ్యలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నీట మునిగింది. దీనితో పాటు, నెక్కొండ నుంచి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు వద్ద రోడ్డు కొట్టుకుపోతుందేమోనని ప్రజలు భయపడుతున్నారు.గుండ్లపల్లి గ్రామంలోని మత్తడి కూడా ప్రమాదకర స్థాయిలో పొంగి ప్రవహించడంతో ఆ ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోయాయి. అలంకానిపేట, వెంకటాపురం, తోపనపల్లి, అప్పలరావుపేట వంటి గ్రామాలకు వెళ్లే మార్గంలో అనేక చెరువుల మత్తడి ప్రవాహాలు రహదారిపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇలా ప్రతి సంవత్సరం వరదలు, మత్తడి ప్రవాహాలతో ప్రజలు అగచాట్లు పడుతున్నప్పటికీ, శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి పెట్టడం లేదని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వరదలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, వర్షాకాలం ప్రారంభం కాగానే ముందస్తుగా, యుద్ధప్రాతిపదికన బ్రిడ్జిల నిర్మాణం, కల్వర్టుల మరమ్మత్తులు వంటి చర్యలు చేపడితే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## గట్టు వామన్‌రావు హత్య కేసులో అసలు నిందితులకు శిక్ష తప్పదు

**- సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతించిన మంత్రి శ్రీధర్‌బాబు**

రామగిరి, ఆగస్ట్ 12 (ప్రజాజ్యోతి) : గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం స్వాగతించారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచిందని అన్నారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు శిక్షించబడతారని వామన్‌రావు కుటుంబానికి నిజమైన న్యాయం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంథని పట్టణంలో నడిరోడ్డుపై ఒక అడ్వకేట్ దంపతులను చంపిన దారుణ ఘటనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆయన విమర్శించారు. నిష్పాక్షపాత విచారణ జరగకుండా, అసలు హంతకులను కాపాడే ప్రయత్నం జరిగిందని ఆరోపించిన శ్రీధర్‌బాబు, కుమారుడు, కోడలిని కోల్పోయిన వృద్ధ తల్లిదండ్రుల వేదనను పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజాసంఘాలు సీబీఐ విచారణ కోసం పునఃపునా డిమాండ్ చేసినా, అప్పటి ప్రభుత్వం దానిని పట్టించుకోలేదన్నారు. నాకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. చివరికి న్యాయమే గెలుస్తుందని శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు.

